ర్యాలీ నిర్వహిస్తున్న పిరమిడ్ ధ్యాన మందిరం బాధ్యులు

దేవరుప్పలలో మహాకరుణ శాంతి ర్యాలీ

దేవరుప్పుల, సెప్టెంబర్ 22: శివశక్తి పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో మహాకరుణ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ స్పిరుచువల్ మూమెంట్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో జీవితాన్ని నెట్టుకు రావాలంటే కొద్దిపాటి మానసిక ప్రశాంతత అవసరమని పేర్కొన్నారు. నిత్యం మూడు గంటలు ధ్యానం చేస్తే ఆరోగ్యంగా ఉండడంతోపాటు ఆహ్లాదకంగా గడుపవచ్చన్నారు. శ్వాసపై ధ్యాస పెడితే మనిషి జీవన విధానం అర్థమవుతుందన్నారు. అనంతరం మూగ జీవుల పరిరక్షణ కోసం మహాకరుణ శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ అధ్యక్షుడు రాజేందర్, పిరమిడ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అమృతం వీరస్వామి, నిర్వాహకులు చిలుకూరి రమాదేవి-సత్యనారాయణ, అప్పిడి కలమ్మ-సోమిరెడ్డి దంపతులు, బెలిదె నర్సయ్య పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న బీజేపీ

బచ్చన్నపేట, సెప్టెంబర్ 22 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేదలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చుంచు విజేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని నక్కవానిగూడెంలో పార్టీ గ్రామ మహాసభ నిర్వహించగా ఆయన మాట్లాడారు. విదేశాల్లోని స్విస్ బ్యాంకుల్లో బడా కార్పొరేట్ సంస్థలు దాచిన నల్లధనాన్ని బయటకు తీసి జన్ ధన్ పేరుతో ప్రజల ఖాతాల్లో వేస్తామన్న ప్రధాని మోదీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈదమ్మ, బాలరాజు, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, నాయకులు రాజు, రాములు, రవి, కిష్టయ్య పాల్గొన్నారు.

లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిపై పోక్సో కేసు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 22 : మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పెళ్లి చేసుకుంటానని నమ్మించి బాలికపై లైంగిక దాడికి పాల్పడిన అదే గ్రామానికి వ్యక్తిపై బాధితురాలి కుటుంబ సభ్యులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

లింగాలఘనపురం, సెప్టెంబర్ 22 : మండలం లోని చీటూరుకు చెందిన నిరుపేద గడ్డం రామయ్య అనారోగ్యం తో ఆదివారం మృతి చెందా డు. హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన నేప థ్యంలో దహన సంస్కారాల కోసం మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో స్వగ్రామానికి తర లించేందుకు రూ.6 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల సోమనర్సయ్య, ఉప్పల యధు, బర్ల గణేశ్, మల్లారెడ్డి, శ్రీను, మల్కపురం స్వామి, కిష్టయ్య, యాకయ్య, ప్రభాకర్, పోశాలు, రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న నాయకులు

కారును ఢీకొన్న లారీ : ముగ్గురికి గాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 22 : కారును లారీ ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైన ఘ టన ఆదివారం మండలంలోని రాఘవాపూర్‌లో చోటు చేసకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం కారులో వరంగల్‌లో ఫంక్షన్‌కు హాజరై తిరిగి వెళ్తున్నది. రాఘవాపూర్ గ్రామ శివారులోని రైస్ మిల్లు సమీపంలో కారును వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ఘటనలో కారు పల్టీ కొట్టి రోడ్డు పక్కన పడింది. ఈ ఘటనలో స్వరూపకు తీవ్ర గాయాలవగా, ఆమె కోడలు మౌనిక, మనుమడు యశ్వంత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో బాధితులను వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

ప్రమాదానికి గురైన కారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLAY SCHOOL TEACHER JOB

★గీజుబాయ్ సెట్విన్ వారి దసరా Pre School టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం (PPTTC) ప్లే వే మెథడ్ బోధన, అక్టోబర్-2 నుండి ప్రారంభం. ట్రైనింగ్‌కి హాజరై SETWIN ద్వారా Govt. సర్టిఫికేట్ & ఉద్యోగం పొందండి. సెల్: 7382733795, 9491818630, HNK.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ఆర్యవైశ్యుల నిరసన

- పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు మార్చొద్దని ఆందోళన
- జనగామలో నల్లబ్యాడ్జీలతో ధర్నా

జనగామలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఆర్యవైశ్యులు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 22 : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చొద్దని డిమాండ్ చేస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్యులు ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా మాట్లాడుతూ కేబినెట్ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యదావిధిగా విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని కోరారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలను భరించలేక 58 రోజులపాటు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేస్తూ అమరుడైన మహోన్నత వ్యక్తి శ్రీరాములు అని కొనియాడారు. శ్రీరాములు పేరు మార్చడమంటే ఆర్యవైశ్యులను కాంగ్రెస్ అవమానించినట్లేనని గుర్తు చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉప సంహరించుకోకుంటే ఆర్యవైశ్యులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి జైన రమేశ్, నాయకులు లగిశెట్టి వీరలింగం, గొడిశాల శివరామకృష్ణ, గట్టు శ్రీను, ఐత శ్రీనివాసులు, గందె వేణు, కందుకూరు శ్రీనివాస్, అల్లాడి మహేశ్వర్, బెల్దె శ్రీధర్, గౌరిశెట్టి బాలలింగం, ఎర్రం ప్రసాద్, కాసం విజయ్ కుమార్, నాళ్ల మధు, కందుకూరి కైలాస్, కొ డితాల చంద్రమోహన్, బెల్దె అంజయ్య, లగిశెట్టి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

'జిల్లా విద్యాశాఖాధికారిపై అరోపణలు సరికాదు'

బచ్చన్నపేట, సెప్టెంబర్ 22 : నిజాయితీగా పనిచేసే జిల్లా విద్యాశాఖాధికారి రాముపై కొందరు ఆరోపణలు చేయడం సరికాదని పీఎస్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డీఈవోపై ఆరోపణలను రమేశ్ తీవ్రంగా ఖండించారు. వృత్తే పరమావధిగా భావించే రాముపై అసత్యాలు ప్రచారం చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. రాము విద్యా రంగంలో జిల్లాను ముందుకు తీసుకెళ్తున్నారని రమేశ్ తెలిపారు. గత ఏడాది టెన్త్ ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

షరతులు లేకుండా పంట రుణాలు మాఫీ చేయాలి

జనగామ రూరల్, సెప్టెంబర్ 22 : షరతులు లేకుండా రూ.2 లక్షల పంట రుణం పొందిన ప్రతి రైతుకూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సాంబరాజు యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఎల్లంలలో సీపీఎం గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటినా నేటికీ ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ప్రధానమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. పాల ఉత్పత్తిదారులకు మూడు నెలల నుంచి బిల్లులు రావడం లేదని, దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అనంతరం గ్రామ నూతన కార్యదర్శిగా బండ సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోత్కునూరి ఉపేందర్, మండల కార్యదర్శి బోడ నరేందర్, బండ సత్తయ్య, నాగరాజు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సాంబరాజు యాదగిరి

బీఆర్ఎస్ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్‌కు సత్కారం

దేవరుప్పుల, సెప్టెంబర్ 22: మండలంలోని పెదమడూరుకు చెందిన మల్లికార్జున గజానన కమిటీ బాధ్యులు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్‌ను ఆదివారం ఘనంగా సత్కరించారు. దశాబ్ద కాలంగా వినాయక నవరాత్రోత్సవాలు నిర్వహిస్తుండగా శాశ్వత విగ్రహదాతగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నిలిచారు. ఈ నేపథ్యంలో గజానన కమిటీ బాధ్యులు శ్రీకాంత్‌గౌడ్‌ను సన్మానించి వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామం లో అనేక సేవా కార్యక్రమాలతోపాటు అభివృద్ధి పనులకు చేయూతనిస్తున్న శ్రీకాంత్ గౌడ్‌ను సన్మానించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాయకపు శ్రీనివాస్, చంద్రగిరి సంపత్, కారుపోతుల సత్తయ్య, దూడల అరవింద్, పెదగోని రాజు, బబ్బూరి నాగరాజు, కారుపోతుల సందీప్, నరేశ్ పాల్గొన్నారు.

శ్రీకాంత్‌గౌడ్‌ను సన్మానిస్తున్న గజానన కమిటీ సభ్యులు

భిక్షపతి మృతికి సంతాపం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 22 : మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం నాయకుడు బేతి భిక్షపతి గుండెపోటుతో మృతి చెందడంతో పలు పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. భిక్షపతి మృతి పద్మశాలి సంఘానికి తీరని లోటని వారు పేర్కొన్నా రు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఆల్వాల ఎల్లయ్య, గుర్రపు బాలరాజు, రమేశ్, నరేశ్, మల్లారెడ్డి, నరేందర్, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి, గడ్డమీది వెంకటేశ్వర్లు, బొమ్మెన కేశవర్దన్, వెంకటయ్య, శంకర్, నారాయ ణ, రవీందర్, సిద్ధులు, రాజేశ్వర్, పరమేశ్వరాచారి, మురళీ, శ్రీధర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిలిపివేయాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్ డిమాండ్

జనగామ, సెప్టెంబర్ 22 (నమస్తే తెలంగాణ) : విద్యాశాఖ చేపట్టిన అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, రేషనలైజేషన్ జీఓ 25 నిబంధనలను మార్చాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఉమాపతి భవన్‌లో బీ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో ప్రతి తరగతికి గది, ఉపాధ్యాయుడు ఉండేలా సర్కారు చూడాలన్నారు. తద్వారా విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించాల్సి ఉండగా అశాస్త్రీయమైన ఆర్‌సీ 1267 ద్వారా జీఓ 25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నదని శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలో 11 నుంచి 60 మంది విద్యార్థులకు ఇద్దరు, 90 వరకు ముగ్గురే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైనదని అన్నారు. ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీల్లో పాఠశాల విద్యాశాఖ పాటించిన నిబంధనలను అమలు చేయకుండా కొత్త రాగంఎత్తి జీవో 25 అమలు చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడి పోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు బీ.లక్ష్మ య్య మాట్లాడుతూ ఉపాధ్యాయులను భోదనేతర ఆఫీస్ పనుల నుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ ఒకవైపు పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని గగ్గోలు పెట్టే ప్రభుత్వం మరోవైపు పాఠశాలలో పనిచేయాల్సిన ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో అక్రమ డిప్యూటేషన్ల మీద పనిచేస్తున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పదమన్నారు. అక్రమ డిప్యూటేషన్ల పేర పనిచేసే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్ రాజు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం చూస్తే, నియామకాలు ఇప్పట్లో చేసే ఉద్దేశం లేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాలు వెంటనే చేపట్టాలని, బదిలీ అయి రిలీవ్ కానీ ఎస్‌జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు వై వజ్రయ్య, సీహెచ్ సత్యనారాయణరెడ్డి, శ్రీహరి, కే శ్రీరాం, బానోత్ వెంకన్న, సునంద, దూడల రమే శ్, ఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

పాలకుర్తి, సెప్టెంబర్ 22: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలపై ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని దర్దెపల్లి గ్రామ శాఖ మహాసభ ముస్కు ఇంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామ కార్యదర్శిగా ఇంద్రారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సా రయ్య, నాయకులు వేల్పుల కుమార్, కొ మురయ్య, దా మోదర్, తోట రాజు, యుగందర్, పెద్దపురం, గూడ మల్లారెడ్డి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 22 : స్థానిక సంస్థల ఎన్నికల్లో అవినీతి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పి బీఆర్ఎస్‌కు ఘన విజయం చేకూర్చాలని పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పాలనను చూస్తున్న ప్రజలు ఆవేదన చెందుతున్నారని గణేశ్ వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు గ్రామాల్లో ప్రజలను చైతన్యపర్చాలని కోరారు. మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. మాజీ జడ్పీటీసీ రవి, నియోజవర్గ కన్వీనర్ ఆకుల కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం గణేశ్, మాజీ సర్పంచ్ సురేశ్‌కుమార్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఆగారెడ్డి, మారెపల్లి ప్రసాద్, గుండె మల్లేశ్, గుర్రం శంకర్, గుర్రం ఏసుబాబు, గాదె రాజు, హీరాసింగ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాచర్ల గణేశ్

మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

కొడకండ్ల, సెప్టెంబర్ 22 : మండలంలోని రామన్నగూడేనికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కునుసోత్ బాబునాయక్ సతీమణి మంగమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆదివారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, నాయకులు దీకొండ వెంకటేశ్వర్ రావు, చెంచు రాజిరెడ్డి, భారత శ్రీనివాస్, భూక్యా మంగ్యానాయక్. లింగయ్య, సోమాని తదితరులు పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిల్పూరు, సెప్టెంబర్ 22 : మండలంలోని క్రిష్టాగూడేనికి చెందిన ఊరడి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబానికి యూత్ నాయకులు డేగల సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.8,204 ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డేగల సంపత్ , డేగల బాలరాజు, చేవ్వ అశోక్, ఇట్టబోయిన రమేశ్, శ్రీను, చిలువేరు సతీశ్, గిరబోయిన లింగయ్య, ఊరడి పెద్ద యాదయ్య, సాంబరాజు, చిక్కుడు విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

హైదరాబాద్ రోడ్డులోని హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి దర్గా

24న యాకూబ్ షావలి దర్గా ఉర్సు

జనగామ, సెప్టెంబర్ 22 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణ శివారులోని హైదరాబాద్ రోడ్డు హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదుట ఉన్న హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి రహమతుల్లా అలై చిల్ల ముబారక్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల 24న జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రకటించింది. ఉదయం 10 గంటలకు హౌసింగ్ బోర్డ్ కాలనీ మహబూబ్ ఇంటి వద్ద నుంచి సందల్ ఊరేగింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు దర్గా వద్దకు చేరుకొని ఫాతిహా అనంతరం అన్నదానం చేస్తారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతారని దర్గా ఉత్సవ కమిటీ సభ్యులు మహమ్మద్ యాకుబ్ పాషా, ఇస్మాయిల్, సలీం, ఇక్బాల్, మహబూబ్‌పాషా, జాంగిర్, పాషా తెలిపారు.

రేపు గండిరామవరంలో మెగా వైద్య శిబిరం

నర్మెట, సెప్టెంబర్ 22 : మండలంలోని గండిరామవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈ నెల 24న మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గద్దల కిశోర్‌కుమార్ అరుణ ఆధ్వర్యంలో హ్యాండ్ ఆఫ్ హోప్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి, దంత పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందిస్తారని పేర్కొన్నారు. జనరల్ బీపీ, షుగర్, థైరాయిడ్‌తోపాటు జ్వరాలు, కీళ్లు, ఎముకలు నరాల సంబంధిత వ్యాధులపై వైద్య పరీక్షలు చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని స్థానికులతోపాటు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి తహసీల్దార్ కార్యాలయాల్లో 'ప్రజావాణి'

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 22 : నేటి నుంచి జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల్లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం తహసిల్ ఆఫీసుల్లోనూ నిర్వహించాలని ఆదేశించారు. ఆయా మండలాల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వీరస్వామి

లింగాలఘనపురం, సెప్టెంబర్ 22 : బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని కుందారానికి చెందిన చిర్ర వీరస్వామిని నియమించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో నియామక పత్రాలను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అందించారు. జనగామ మండలం శామీర్‌పేటకు చెందిన గుర్రాల సురేశ్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం, రిజర్వేషన్ల అమలు, రాజ్యాధికారం కోసం పోరాడుతామన్నారు. ఈ పండుగ హరీశ్, మారబోయిన శ్రీనివాస్, నిమ్మల కుమార్, దామెర సుమన్, మైపాల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని స్వీకరిస్తున్న చిర్ర వీరస్వామి

భగవద్గీతతో జ్ఞాన వేదిక సభ్యుల ప్రచారం

జనగామ రూరల్, సెప్టెంబర్ 22 : త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞాన వేదిక సభ్యులు ఆదివారం మండలంలోని పసరమడ్లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ భగవద్గీత భక్తి యోగం పదో శ్లోకం ప్రకారం శ్రీకృష్ణ భగవానుడు ధర్మాలను పేర్కొన్నారని వివరించారు. వీటిని ఇంటింటా పరిచయం చేసేందుకు ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంట్లో ఆధ్యాత్మిక గ్రంథాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక భువనగిరి, చేర్యా